# దేశాల అనుసంధానం.. వాణిజ్య అంతఃసంబంధం

**ఆర్థిక మార్పిడిలలో ప్రవాహాలు**

- దేశాలు వేగంగా అనుసంధానమయ్యే ప్రక్రియను ప్రపంచీకరణ అంటారు
- 20వ శతాబ్దం చివరలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన పరిణామాల్లో ప్రపంచీకరణ ఒకటి
- సేవారంగంలో కాల్‌సెంటర్ ఉద్యోగావకాశాలు ఏర్పడటం ప్రపంచీకరణ ఫలితమే
- అంతర్జాతీయ ఆర్థిక మార్పిడిలలో మూడు రకాల ప్రవాహాలను గుర్తించవచ్చు

1. శ్రమ ప్రవాహం – ఉపాధిని వెతుక్కుంటూ ప్రజలు వలస వెళ్లడం
2. వస్తు సేవల ప్రవాహం – వస్తువులు, సేవలు ఇతర దేశాలకు ఎగుమతి చేయడం
3. పెట్టుబడి ప్రవాహం – స్వల్పకాల, దీర్ఘకాల ప్రయోజనాల కోసం దూర ప్రాంతాలకు పెట్టుబడి ప్రవహించడం

- ప్రపంచీకరణకు రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక కోణాలున్నాయి.
- ఉదాహరణకు – అరబ్ వసంతం
- పశ్చిమాసియా, ఉత్తరాఫ్రికాలోని ట్యునీషియా, ఈజిప్ట్ వంటి దేశాల్లో నియంతలను తొలగించడానికి జరిగిన విప్లవాలకే అరబ్ వసంతమని పేరు.
- ఈ ఉద్యమంలో ప్రసార మాధ్యమాలు ముఖ్య పాత్ర పోషించాయి. ఇతర దేశాల యాజమాన్యాలు నిర్వహించే టీవీ చానళ్లు ప్రజలకు మద్దతునిచ్చాయి.
- పౌర యుద్ధం, సునామీ వంటి అంశాలు జాతీయ సరిహద్దుకు లోబడి ఉన్నప్పటికీ వాటికి ప్రపంచ నలుమూలల నుంచి మద్దతు, సానుభూతి లభిస్తుంది.
- ప్రపంచీకరణ కేవలం మార్కెట్‌కే పరిమితం కాలేదు, ఆలోచనలు, భావాలు కూడా పంచుకోటానికి, వాటిని విస్తృతపరచటంలోనూ దీని ప్రభావం ఉంది.

**పలు దేశాల్లో ఉత్పత్తి - బహుళ జాతి సంస్థలు (ఎంఎన్‌సీ)**

- 20వ శతాబ్దం వరకు ఉత్పత్తి ప్రధానంగా దేశం లోపల నిర్వహించేవారు.
- ముడి సరుకులు, ఆహారధాన్యాలు, తయారైన వస్తువులు మాత్రమే దేశ సరిహద్దులు దాటి వెళ్లేవి.
- ఉదాహరణకు భారతదేశం వంటి వలస దేశాలు ముడి సరుకు, ఆహార ధాన్యాలు ఎగుమతి చేసి తయారైన వస్తువులను దిగుమతి చేసుకునేవి. దూర దేశాలను కలపటానికి వాణిజ్యం ప్రధాన మార్గంగా ఉండేది.
- బహుళజాతి సంస్థల (MNC) ప్రవేశంతో ఈ పరిస్థితి మారిపోయింది. ఒక దేశం కంటే ఎక్కువ దేశాల్లో ఉత్పత్తిని చేపట్టే సంస్థలను బహుళ జాతి సంస్థలు అంటారు.
- ఇవి ఉత్పత్తి ఖర్చులను తగ్గించటానికి కార్మికులు, ఇతర వనరులు చౌకగా లభించే ప్రాంతాల్లో ఉత్పత్తి కర్మాగారాలను, కార్యాలయాలను ఏర్పాటు చేస్తాయి.
- బహుళజాతి సంస్థలు తమ వస్తువులను ప్రపంచ వ్యాప్తంగా విక్రయించటమే కాకుండా వస్తు సేవల ఉత్పత్తి ప్రపంచ వ్యాప్తంగా విస్తరింప చేస్తాయి.
- ఉత్పత్తి ప్రక్రియను అనేక చిన్న చిన్న భాగాలుగా చేసి వాటిని ప్రపంచంలో పటుచోట్ల చేపడతాయి.
- పారిశ్రామిక వస్తువులను తయారు చేసే ఒక బహుళ జాతి కంపెనీ తన ఉత్పత్తిని కింది విధంగా వ్యవస్థీకరిస్తుంది.

ఉదాహరణ


| ఉత్పత్తి అంశం | ఉత్పత్తి చేసే ప్రాంతం | కారణం |
|---|---|---|
| డిజైనింగ్ | అమెరికాలోని పరిశోధన కేంద్రం | పరిశోధన అవకాశాలు అధికంగా ఉండటం |
| విడి భాగాల ఉత్పత్తి | చైనా | తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేసే దేశం చైనా |
| అసెంబ్లింగ్ | మెక్సికో, తూర్పు యూరప్ దేశాలు | అమెరికా, యూరప్ మార్కెట్లకు దగ్గరగా ఉండటంతో పాటు నిర్వహణ వ్యయం తక్కువ |
| వినియోగదారుల సేవ | భారతదేశంలో కాల్ సెంటర్లు | ఇక్కడ ఇంగ్లిష్ మాట్లాడ గలిగిన విద్యావంతులైన యువత అధికంగా ఉండటం |

- ఈ విధంగా ఉత్పత్తి విభజించి అనేక చోట్ల చేపట్టడం వల్ల బహుళ జాతి సంస్థలకు ఖర్చులో 50–60 శాతం ఆదా అవుతుంది.

**దేశాల మధ్య ఉత్పత్తిని అనుసంధానం చేయడం**

- బహుళజాతి సంస్థలు ఉత్పత్తి ప్రదేశాన్ని ఎంచుకోవడానికి ఉపయోగించే సాధారణ సూచికలు
  1. మార్కెట్లకు దగ్గరగా ఉండటం
  2. తక్కువ ఖర్చుతో నైపుణ్యం ఉన్న, నైపుణ్యం లేని కార్మికులు లభించడం
  3. ఇతర ఉత్పత్తికారకాలు లభించడం
  4. తమ ప్రయోజనాలు కాపాడే ప్రభుత్వ విధానాలుండటం

- చైనా ఉత్పత్తిదారులు భారతదేశానికి ప్లాస్టిక్ బొమ్మలు ఎగుమతి చేశారు. కొత్త డిజైన్‌లు తక్కువ ధర వల్ల ఇవి ఆదరణ పొందాయి.
- ఒక ఏడాదిలోనే భారతీయ దుకాణాల్లో 70–80 శాతం భారతీయ బొమ్మలకు బదులుగా చైనా బొమ్మలు విక్రయించారు.
- దీనివల్ల భారతీయ బొమ్మల ఉత్పత్తిదారులు నష్టపోయారు.




- భూమి, భవనాలు, యంత్రాలు, ఇతర పరికరాల కోసం బహుళ జాతి సంస్థలు ఖర్చు పెట్టే మొత్తాన్ని విదేశీ పెట్టుబడులు అంటారు.
- కొన్ని సందర్భాల్లో బహుళజాతి కంపెనీలు ఆయా దేశాల స్థానిక కంపెనీలతో కలిసి ఉత్పత్తిని చేపడతాయి. వీటినే జాయింట్ వెంచర్లు అంటారు.
- చాలా సందర్భాల్లో బహుళజాతి పెట్టుబడులు స్థానిక కంపెనీలను కొనుగోలు చేసి ఉత్పత్తిని విస్తరిస్తాయి.
- చిన్న ఉత్పిత్తిదారులకు చెల్లించే ధర, నాణ్యత, సరుకు అందించే సమయం, నాణ్యత, కార్మికుల పరిస్థితులను ప్రభావితం చేసే అధికారం బహుళ జాతి సంస్థలకు ఉంది.

**విదేశీ వాణిజ్యం, మార్కెట్ల అనుసంధానం**

- ఉత్పత్తిదారులకు దేశీయ మార్కెట్లకు మించిన అవకాశాలను విదేశీ వాణిజ్యం అందిస్తుంది.
- కొనుగోలుదారులకు స్థానికంగా ఉత్పత్తి అయిన వస్తువులే కాకుండా మరిన్ని వస్తువులు అందుబాటులోకి వస్తాయి.
- అంటే విదేశీ వాణిజ్యం వివిధ దేశాల్లోని మార్కెట్లను అనుసంధానం చేస్తుంది

**బహుళజాతి కంపెనీలు, ప్రపంచీకరణ**

- ఈస్టిండియా వంటి కంపెనీ భారతదేశానికి వాణిజ్య ప్రయోజనాల కోసం వచ్చింది.
- విదేశీ వాణిజ్యంలో అధిక భాగాన్ని బహుళజాతి సంస్థలు నియంత్రిస్తున్నాయి.
- అధిక విదేశీ పెట్టుబడులు, అధిక విదేశీ వాణిజ్యం వల్ల వివిధ దేశాల ఉత్పత్తి మార్కెట్ల మధ్య అనుసంధానం పెరిగింది.
- వేగంగా పెరుగుతున్న ఈ దేశాల అనుసంధానం, అంతఃసంబంధాలే ప్రపంచీకరణ
- పెట్టుబడి, ప్రజలు, సాంకేతిక పరిజ్ఞానాల ప్రవాహం వల్ల సరిహద్దులు లేని ప్రపంచం ఏర్పడింది.
- ఫలితంగా అనేక దేశాలు తమ దేశ సరిహద్దుల లోపల కూడా జీవితానికి సంబంధించిన అనేక అంశాలపై నియంత్రణ కోల్పోతారు.

**ప్రపంచీకరణకు దోహదం చేసిన అంశాలు**

**ఎ) సాంకేతిక పరిజ్ఞానం**

- ప్రపంచీకరణ ప్రక్రియకు ముఖ్య కారణం సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందడం
- టెలీ కమ్యూనికేషన్ సేవల (టెలిఫోన్, మొబైల్ ఫోన్‌లతో సహా ఫ్యాక్స్) వల్ల మారుమూల ప్రాంతాల నుంచి కూడా సమాచారాన్ని వెంటనే గ్రహించవచ్చు. ఉపగ్రహాల ప్రసార సాధనాల వల్ల ఇవి సాధించవచ్చు.
- కంప్యూటర్, ఇంటర్నెట్ ద్వారా ప్రపంచంలో ఎక్కడైనా నామ మాత్రపు ఖర్చుతో ఎలక్ట్రానిక్ మెయిల్ పంపించవచ్చు.
- లండన్‌లో ప్రచురించే ఒక వార్తాపత్రిక అంశాలు ఇంటర్నెట్ ద్వారా ఢిల్లీలోని కార్యాలయానికి పంపితే వారు దాన్ని డిజైన్ చేసి ముద్రిస్తారు.
- ముద్రించిన పత్రికలను విమానం ద్వారా లండన్ పంపుతారు. దీనికి అయ్యే ఖర్చును లండన్‌లో బ్యాంక్ నుంచి ఢిల్లీలోని బ్యాంక్ ఇంటర్నెట్ (ఈ–బ్యాంకింగ్) ద్వారా తక్షణమే పంపుతారు.

**బి) విదేశీ విణిజ్యం, విదేశీ పెట్టుబడుల విధానాల సరళీకరణ**

- వాణిజ్య అవరోధాలకు పన్ను ఒక ఉదాహరణ. విదేశీ వాణిజ్యాన్ని పెంచడానికి లేదా తగ్గించడానికి, నియంత్రించడానికి ప్రభుత్వం వాణిజ్య అవరోధాలు ఉపయోగించవచ్చు.
- ఎటువంటి దిగుమతులు అనుమతించాలి, ఎంత మొత్తంలో అనుమతించాలి వంటివి ప్రభుత్వం నిర్ణయించవచ్చు.
- ఉదాహరణకు భారతదేశం.. చైనా బొమ్మల దిగుమతులపై పన్ను విధిస్తే, పన్ను కారణంగా కొనుగోలుదారులు దిగుమతి చేసుకున్న బొమ్మలకు అధిక ధరలు చెల్లించాలి. దీని వల్ల చైనా నుంచి దిగుమతులు తగ్గి భారతీయ ఉత్పత్తిదారులు పుంజుకుంటారు.
- దిగుమతి చేసుకునే సరుకుల సంఖ్య మోతాదుపై కూడా ప్రభుత్వం పరిమితి విధించవచ్చు. దీన్ని కోటాలు అంటారు.
- స్వాతంత్ర్యం పొందిన తర్వాత భారత ప్రభుత్వం విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడులకు అవరోధాలు విధించి దేశంలోని ఉత్పత్తిదారులకు రక్షణ కల్పించింది.
- 1950–60ల్లో దిగుమతుల నుంచి పోటీని అనుమతించి ఉంటే భారతీయ పరిశ్రమలు నిలదొక్కుకొని ఉండేవి కావు.
- అత్యవసర వస్తువులైన యంత్రాలు, రసాయనిక ఎరువులు, ముడి చమురు వంటి వాటి దిగుమతిని మాత్రమే ప్రభుత్వం అనుమతించింది.
- అభివృద్ధి చెందిన దేశాలు అవి అభివృద్ధి చెందుతున్న దశలో తమ దేశ ఉత్పత్తిదారులకు ఏదో ఒకవిధంగా రక్షణ కల్పించాయి.

**ప్రపంచీకరణ**

- దేశాలు వేగంగా అనుసంధానమయ్యే ప్రక్రియ ప్రపంచీకరణ
- తమ సరిహద్దులు దాటి వస్తుసేవల అంతర్జాతీయ మూలధన ప్రవాహం సాంకేతిక వ్యాప్తి ద్వారా అంతర్గత సంబంధంతో అంతర్జాతీయ వ్యాపార పరిమాణాన్ని పెంపొందించుకునే విధానం ప్రపంచీకరణ అని అంతర్జాతీయ ద్రవ్యసంస్థ నిర్వచించింది.
- అభివృద్ధి చెందిన దేశాల్లో అధికోత్పత్తి, అధిక స్థాపిత శక్తి మరోవైపు అభివృద్ధి చెందుతున్న దేశాలతో సంపూర్ణంగా వినియోగించుకున్న మార్కెట్లు బహుళ జాతి సంస్థలకు పుష్కలమైన అవకాశాలు కల్పిస్తాయి.

**ప్రపంచ వాణిజ్య సంస్థ**

- ప్రపంచంలో అధిక శాతం జనాభాను ప్రభావితం చేసే కీలక అంశాలపై నిర్ణయాలను ప్రపంచ పరిపాలనా సంస్థలు తీసుకుంటున్నాయి.
- మొదట కర్బన ఉద్గారాలను తగ్గించుకునే విషయాన్ని ఆయా దేశాలకు వదిలిపెట్టారు.
- కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ఒక దేశం ప్రయత్నిస్తే పరిశ్రమలు వేరే దేశానికి తరలిపోయాయి.
- ఇటువంటి అంశాలను అన్ని దేశాలు కలిసి పరిష్కరించుకోవాలి.
- అంతర్జాతీయ వాణిజ్యంలో సరళీకృత విధానాలు ఏర్పడేలా చూసే ఉద్దేశంతో పనిచేస్తున్న ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) ఒకటి.
- ఈ సంస్థ ప్రధాన కార్యాలయం జెనీవా (స్విస్)లో ఉంది.
- అభివృద్ధి చెందిన దేశాల చొరవతో ఏర్పడిన ఈ సంస్థ అంతర్జాతీయ వాణిజ్యానికి సంధించిన నియమాలను రూపొందించి, అవి పాటించేలా చూస్తుంది.
- ప్రస్తుతం ప్రపంచంలో దాదాపు 181 దేశాలు ప్రపంచ వాణిజ్య సంస్థలో సభ్యులుగా ఉన్నాయి.
- ప్రపంచ వాణిజ్య సంస్థ అందరూ స్వేచ్ఛా వాణిజ్యం చేపట్టేలా చూడాలి. కానీ అభివృద్ధి చెందిన దేశాలు అన్యాయపూరిత వాణిజ్య అవరోధాలను ఇంకా కొనసాగిస్తున్నాయి.
- కానీ ప్రపంచ వాణిజ్య సంస్థ మాత్రం అభివృద్ధి చెందుతున్న దేశాలను వాణిజ్య అవరోధాలను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నది.
  ఉదాహరణ– (బాక్స్‌లో)
- అమెరికాలో వ్యవసాయ ప్రాధాన్యత జీడీపీలో వ్యవసాయం వాటా – 1శాతం
- ఉపాధిలో వ్యవసాయం వాటా – 0.5 శాతం
- వ్యవసాయంలో ఉన్న కొద్దిమంది కోసం అమెరికా ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు సబ్సిడీల రూపంలో కేటాయిస్తుంది.
- ఈ సబ్సిడీల వల్ల అమెరికా రైతులు తక్కువ ధరలకు తమ ఉత్పత్తులను ఇతర దేశాల మార్కెట్లలో విక్రయిస్తున్నారు.
- ఇది ఆయా దేశాల రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఈవిధంగా అమెరికా స్వేచ్ఛా, న్యాయ వాణిజ్యానికి తూట్లు పొడుస్తుంది.

**ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..**

**విద్య, ఉద్యోగ సమాచారం**

### హాల్‌లో..

**హైదరాబాద్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: అసిస్టెంట్ ఇంజినీర్
- విభాగాలు: ఎలక్ట్రానిక్స్, మెకానికల్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: మే 8
- వెబ్‌సైట్: https://www.hal-india.co.in

### ఐకార్- ఐఏఆర్ఐలో..

**ఐకార్- ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఏఆర్ఐ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 38
- పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో, యంగ్ ప్రొఫెషనల్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మే 10
- వెబ్‌సైట్: https://iari.res.in

### స్పేస్ సెంటర్‌లో...

**తిరువనంతపురంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 3
- పోస్టులు: రీసెర్చ్ సైంటిస్ట్, ప్రాజెక్ట్ అసోసియేట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 6
- వెబ్‌సైట్: http://www.vssc.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- డీఎస్సీ:బయాలజీ, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# మిస్టర్ తెలంగాణ అనే బిరుదు ఎవరికి కలదు?

**ఏప్రిల్ 8వ తేదీ తరువాయి**

**57. తెలంగాణ ఉద్యమంలో ఆత్మహత్యలపై ప్రచురించిన పుస్తకం**
1) తెలంగాణ మూవ్‌మెంట్ సూసైడ్స్, శాక్రిఫైసెస్ మార్టైర్స్ (మార్చురీస్)
2) తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ ఇన్వెస్టిగేటివ్ ఫోకస్
3) ప్రజా తెలంగాణ
4) ఉద్యమ తెలంగాణ

**58. తెలంగాణ ఉద్యమంలో ఆత్మహత్య చేసుకున్న వారి వివరాలు సంఘటనలు జతపరచండి?**

| ఆత్మహత్య చేసుకున్న వ్యక్తులు | సంఘటనలు వివరాలు |
|---|---|
| 1) దేవేందర్ రెడ్డి | ఎ) విద్యార్థి జేఏసీ అసెంబ్లీ ముట్టడిలో భాగంగా ఆత్మహత్య |
| 2) యాది రెడ్డి | బి) తొలి న్యాయవాది ఆత్మహత్య |
| 3) శ్రీకాంతాచారి | సి) పార్లమెంట్ ముందు ఆత్మహత్య |
| 4) సిరిపురం యాదయ్య | డి) కేసీఆర్ అరెస్టులో భాగంగా ఎల్.బి. నగర్ చౌరస్తాలో ఆత్మహత్య |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
3) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ 4) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి

**59. తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేసిన వ్యక్తి?**
1) పసునూరి దయాకర్
2) బి.ఎన్.రాములు నాయక్
3) ఎక్కా యాదగిరి రావు
4) నర్సింహులు

**60. తెలంగాణ తల్లి విగ్రహం గురించి సరికాని వాక్యాలు?**
ఎ) కుడిచేతిలో బతుకమ్మ –తెలంగాణ సంస్కృతికి చిహ్నం
బి) పట్టుచీర – గద్వాల, పోచంపల్లి నేత చీరలకు గుర్తుగా
సి) బంగారు నగలు – నిజామాబాద్ కరీంనగర్‌లకు గుర్తుగా
డి) వెండి మట్టెలు – ముత్తైదువుకు చిహ్నంగా
1) ఎ, సి 2) బి, సి, డి
3) ఎ 4) సి

**61. అమరవీరుల స్మారక స్థూపం గురించి సరైన వాక్యాలను గుర్తించండి?**
ఎ) ఈ స్థూపాన్ని చెక్కిన శిల్పి–ఎక్కా యాదగిరిరావు
బి) 1970 ఫిబ్రవరి 23న నాటి మున్సిపల్ మేయర్ లక్ష్మీనారాయణ ఈ స్థూపానికి శంకుస్థాపన చేశారు
సి) ఈ స్థూపం ఏర్పాటు చేసిన ప్రదేశం– ట్యాంక్‌బండ్ ఎదురుగా
డి) స్థూపం శిలాఫలకాలపై ఉన్న తొమ్మిది చిన్న చిన్న రంధ్రాలు అప్పటి 9 జిల్లాలకు, అమరవీరుల శరీరంలోకి దూసుకుపోయిన బుల్లెట్‌లకు చిహ్నం
1) ఎ, సి, డి 2) ఎ, బి
3) బి, సి, డి 4) ఎ, బి, డి

**62. కింది వాటిని జతపరచండి.**

| సాంస్కృతిక కార్యక్రమాలు | వ్యక్తులు |
|---|---|
| 1) జానపద జాతర | ఎ) రసమయి బాలకిషన్ |
| 2) తెలంగాణ ధూం ధాం | బి) అంతుడుపుల నాగరాజు |
| 3) తెలంగాణ పాటకు మాట | సి) విమలక్క |
| 4) అరుణోదయ సాంస్కృతిక కార్యక్రమం | డి) దేశపతి శ్రీనివాస్ |

1) 1–సి, 2–డి, 3–ఎ, 4–బి 2) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
3) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి 4) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి

**63. కింది వాటిని జతపరచండి.**

| రచయిత కవి పేరు | పాట |
|---|---|
| 1) గూడ అంజన్న | ఎ) ఊరు మనదిరా |
| 2) గోరటి వెంకన్న | బి) పల్లెకన్నీరు పెడుతుందో |
| 3) అందెశ్రీ | సి) జయజయహే తెలంగాణ |
| 4) జయరాజు | డి) వందనాలమ్మా.. |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి 4) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి

**64. కింది వాటిలో సరికానిదాన్ని గుర్తించండి?**
1) తెలంగాణ సాంస్కృతిక సన్నాహక కమిటీ – 1997
2) తెలంగాణ రచయితల వేదిక – 2001
3) విప్లవ రచయితల సంఘం – 1970
4) తెలంగాణ హిస్టరీ సొసైటీ – 2009

**65. కింది వాటిని జతపరచండి.**

| రచయిత/కవి పేరు | పాడిన పాట |
|---|---|
| 1) వరంగల్ శంకరన్న | ఎ) రచ్చభారతి |
| 2) రసమయి బాలకిషన్ | బి) నీ ఆరు గుర్రాలు |
| 3) నేర్నాల కిశోర్ | సి) శాంతి కవిత |
| 4) బి.ఎస్.రాములు | డి) తెలంగాణ రాష్ట్రం నడుస్తున్న చరిత్ర |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి 2) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
3) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ 4) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**66. గద్దర్ గురించి సరికాని వాక్యాన్ని గుర్తించండి?**
ఎ) గద్దర్ మొదటిపాట ఆపుర – రిక్షా
బి) 1997 ఏప్రిల్ 6న గద్దర్‌పై పోలీసులు కాల్పులు జరిపారు
సి) అమ్మా తెలంగాణమా అనే పాటను గద్దర్ పాడారు
డి) తెలంగాణ ప్రజాసమితిని గద్దర్ 2010, అక్టోబర్ 3న స్థాపించారు
1) ఎ, బి 2) డి
3) ఎ 4) బి, డి

**67. కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి?**
ఎ) కాళోజీ నారాయణరావు – నా గొడవ
బి) ప్రొ. యశోదారెడ్డి – ఎచ్చమ్మ కథలు
సి) సామిడి జగన్‌రెడ్డి – ఊరేగింపు తెలంగాణలో భావ కవితా వికాసం
డి) సుంకిరెడ్డి నారాయణ – తెలంగాణ చరిత్ర
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే




**68. గోల్కొండ కవుల సంచిక అనంతరం తెలంగాణలో వెలువడిన మొట్టమొదటి తెలంగాణ కవితా సంకలనం 'పొక్కిలి'. ఇది ఆధునిక కవుల సంచిక. దీని రచయిత ఎవరు?**
1) సుద్దాల అశోక్ తేజ
2) సంగిశెట్టి శ్రీనివాస్
3) జూలూరి గౌరీశంకర్
4) దేశపతి శ్రీనివాస్

**69. 2000 సం.రాల తెలంగాణ సాహిత్య చరిత్ర సేకరించిన 'ముంగిలి' పుస్తక రచయిత ఎవరు?**
1) సుంకిరెడ్డి నారాయణ రెడ్డి
2) జూలూరి గౌరీశంకర్
3) దేశపతి శ్రీనివాస్
4) సుద్దాల అశోక్‌తేజ

**70. కింది రచయితలు–వారి రచనలను జతపరచండి?**

| రచయిత | రచన |
|---|---|
| 1) పరవస్తు లోకేశ్వర్ | ఎ) ప్రాణహిత |
| 2) అంపశయ్య నవీన్ | బి) యాది |
| 3) సామల సదాశివ | సి) ముళ్లపొదలు |
| 4) అల్లం నారాయణ | డి) సలాం హైదరాబాద్ |

1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
3) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
4) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

**71. కింది రచయితలు వారి పాట గుర్తించండి?**
1) గూడ అంజయ్య – అయ్యోనివా నువ్వు అవ్వోనివా
2) గోరటి వెంకన్న – పల్లె కన్నీరు పెడుతుందో
3) దరువు ఎల్లన్న – వీరులారా వందనం
4) మిట్టపల్లి సురేందర్ – ఇద్దరం విడిపోతే భూమి బద్దలవుతుందా..

**72. కింది వాటిని జతపరచండి?**

| రచయిత /సంస్థ | పాట |
|---|---|
| 1) నందిని సిధారెడ్డి | ఎ) ఆడుదాం డప్పుల్లా దరువేద్దాం |
| 2) అందెశ్రీ | బి) నాగేటి సాలల్లో నా తెలంగాణ |
| 3) మిట్టపల్లి సురేందర్ | సి) జై బోలో తెలంగాణ |
| 4) మిత్ర | డి) రాతి బొమ్మల్లోనా |

1) 1–బి, 2–సి, 3–ఎ, 4–డి 2) 1–బి, 2–డి, 3–సి, 4–ఎ
3) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ 4) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి

**73. ప్రొ. జయశంకర్‌కు సంబంధించని దాన్ని గుర్తించండి?**
1) తెలంగాణ రాష్ట్రం ఒక డిమాండ్
2) తెలంగాణ ఐక్యవేదిక
3) తెలంగాణలో ఏం జరుగుతుంది
4) నీళ్లు – జలాలు

**74. మిస్టర్ తెలంగాణ అనే బిరుదు కింది వారిలో ఎవరికి కలదు?**
1) ప్రొ. జయశంకర్
2) ప్రొ. కేశవరావ్ జాదవ్
3) ప్రొ. హరగోపాల్
4) కొణతం దిలీప్

**75. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**
1) తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ – విమలక్క
2) ఫోరం ఫర్ సస్టెయినబుల్ తెలంగాణ – మణికొండ వేదకుమార్
3) తెలంగాణ ప్రజా ఫ్రంట్ –గద్దర్
4) మల్లేపల్లి రాజం మెమోరియల్ ట్రస్ట్ – మల్లేపల్లి నర్సయ్య

**76. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణకు చెందిన వారిలో ఎవరు కలం కవాతు (2011,మే17న) నిర్వహించారు?**
1) తెలంగాణ కవుల సంఘం
2) తెలంగాణ ఉద్యోగుల సంఘం
3) టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు
4) తెలంగాణ జర్నలిస్టుల ఫోరం

**77. 2001, మే 31న ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఏ నినాదంతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొంది?**
1) మన తెలంగాణ – మన మీడియా
2) మన తెలంగాణ – మన భవిష్యత్తు
3) తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు
4) తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు

**78. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడైన అల్లం నారాయణ రచనల్లో సరైనవి గుర్తించండి?**
ఎ) ప్రాణహిత బి) ఈ కాలపు దుఃఖం
సి) యాది మనాది డి) జగిత్యాల పల్లె
1) ఎ, డి 2) ఎ
3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే

**79. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిలిచిన తెలంగాణ విద్యార్థి మహాగర్జన సభను నిర్వహించిన సంస్థ?**
1) తెలంగాణ ఐక్య విద్యార్థి సంఘం
2) తెలంగాణ విద్యార్థి వేదిక
3) ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ
4) తెలంగాణ స్టూడెంట్స్ ఫ్రంట్

**80. కింది వాటిని గమనించండి?**
ఎ) ప్రతిపాదన (ఎ): 2009 అక్టోబర్ 9న సుప్రీంకోర్టు హైదరాబాద్ ఫ్రీజోన్ (14 ఎఫ్) ప్రకారం అని తీర్పు నిచ్చింది.
బి) కారణం (ఆర్) : 14 (ఎఫ్) రద్దు చేయాలని లేకుంటే కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో జరుగుతుందని సిద్దిపేట ఉద్యోగుల గర్జన సభలో కేసీఆర్ ప్రకటించారు.
1) (ఎ), బి రెండూ సరైనవే (ఎ) కు (బి) సరైన వివరణ కాదు
2) (ఎ) సరైనది, (బి) సరైనది కాదు
3) (ఎ), (బి) రెండూ సరైనవే, (ఎ) కు (బి) సరైన వివరణ
4) (ఎ) సరికాదు, (బి) సరైనది

**81. కింది వాటిని గమనించండి?**
ఎ) ప్రతిపాదన : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెడతామని చిదంబరం డిసెంబర్ 9న ప్రకటించాడు.
బి) కారణం: తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ దీక్ష, తెలంగాణ సమాజం ఒక తాటి పైకి వచ్చింది.
1) (ఎ), (బి) సరైనవి, (ఎ) కు (బి) సరైన వివరణ కాదు
2) (ఎ), (బి) సరైనవి (ఎ) కు (బి) సరైన వివరణ
3) (ఎ) తప్పు, (బి) సరైనది
4) (ఎ),(బి) సరికాదు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 57–1 | 58–2 | 59–1 | 60–3 |
| 61–4 | 62–2 | 63–1 | 64–4 |
| 65–2 | 66–2 | 67–4 | 68–3 |
| 69–1 | 70–4 | 71–4 | 72–3 |
| 73–4 | 74–2 | 75–4 | 76–4 |
| 77–4 | 78–4 | 79–3 | 80–3 |
| 81–2 | | | |



టి.సురేష్‌కుమార్
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్